

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 16, నవంబర్ -2025 8 పేజీలు

ఉద్యాన సహాయాధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అరెస్టు

-స్వాహా రూ.24.27లక్షలు.. రికవరి రూ.1.10లక్షలు

-మీడియా సమావేశంలో పులివెందుల డీఎస్పీ వెల్లడి

విశాలాంధ్ర- కడప: రైతుల సొమ్ముతో ఉడాయించిన ఉద్యానశాఖ సహాయాధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేసినట్లు పులివెందుల డిఎస్పీ మురళీనాయక్ వెల్లడించారు. మొత్తం రూ.24.27లక్షలు స్వాహా చేయగా అతని వద్ద నుంచి రూ.1.10లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక స్టేషన్‌లో శనివారం ఆయన మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింహాద్రిపురం మండలం అంకాలమ్మగూడూరు సచివాల

2 లో

కడపలో 9 మంది గంజాయి విక్రేతల అరెస్ట్

రూ.1,15,000ల విలువ గల గంజాయి

రూ.96000ల విలువైన మత్తు టాబ్లెట్లు స్వాధీనం

యస్.పి. షెల్కే నచికేత్ విశ్వనాధ్ వెల్లడి

విశాలాంధ్ర-కడప : కడప నగర సమీపంలో భారీగా గంజాయి, మత్తు టాబ్లెట్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కడప జిల్లా యస్.పి. షెల్కే నచికేత్ విశ్వనాధ్ ఆదేశాల మేరకు కడప టౌన్ డిఎస్పీ ఎ. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో రిమ్స్ పోలీస్ స్టేషన్ సి.ఐ. బి.రామకృష్ణ రెడ్డి, యస్.ఐ. సుబాష్ చంద్ర బోస్ సిబ్బందితో కలిసి కడప టౌన్, డిసిసి సర్కిల్ వద్ద గంజాయి విక్రయిస్తున్న సురభి మహేష్ మరో ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుండి రూ.1,15,000ల విలువ గల సుమారు 23.580 కిలోల గంజాయిని, రూ.96000ల విలువ గల 1620 మత్తు టాబ్లెట్లను, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వైయస్ కడప యస్.పి. షెల్కే నచికేత్ విశ్వనాధ్ పత్రిక విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

పలు కేసుల్లో నిందితుడు :

ఈ కేసులో ముఖ్య సుత్రదారుడు అయిన సురభి మహేష్‌పై గతంలో పులివెందులలో హత్య కేసు, ప్రొద్దుటూరులో రెండు సుమో దొంగతనం-కిడ్నాప్ కేసులు, తిరుపతిలో దోపిడీ కేసు, చాపాడులో హత్యాయత్నం కేసు, పెండ్లిమర్రిలో దొంగతనం-అర్మ్స్ యాక్ట్ కేసు, సిద్దవటంలో ఐచర్ లారీ దొంగతనం

2 లో

ప్రకృతిని కాపాడుకుంటేనే మానవాళికి మనుగడ : జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : ప్రకృతిని కాపాడుకుంటే ప్రకృతి మనకు రెట్టింపు లాభాన్ని అందిస్తుందని ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం లక్కిరెడ్డిపల్లిలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తోందని నవంబర్ మాసం మూడో శనివారం రోజు "వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత" అనే ఇతివృత్తంతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించు కుంటున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛత పైన ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని పిల్లల నుండి పెద్దవారి వరకు స్వచ్ఛతను మన జీవితంలో భాగం చేయాలని ఉద్దేశంతో వ్యక్తిగత పరిశుభ్రత మరియు సమాజ పరిశుభ్రత పాటించే విధంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పర్యావర ణాన్ని కాపాడడం, చెట్లు నాటే కార్యక్రమం ఇలా చాలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. ప్రజలందరూ ముఖ్యంగా పిల్లలు కార్తీకమాసంలో వనభోజ నాలు, వనమహోత్సవాలు నిర్వహించిన తర్వాత ప్లాస్టిక్ వనం కలుషితం చేస్తోందని, మిగిలిపోయిన భోజనాలను పడవేసి పర్యావరణానికి కలుషితం చేస్తుంటారని,ఈ విషయంలో విద్యార్థులు తమ కుటుంబాలకు, స్నేహితులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా బహిరంగంగా ఉంచిన పదార్థాలు తినుబండారాలను తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని వీటికి దూరంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆడపిల్లలలో నెలసరి ప్రక్రియలలో జరిగే ఇబ్బందులను, ఆహార అలవాట్ల గురించి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తెలియజేస్తారని అన్నారు.విద్యార్థులు భోజనం తినే ముందు చేతులు శుభ్రం చేసే సందర్భంలో సిక్స్-స్టెప్స్ విధానాన్ని కలెక్టర్‌కి ప్రదర్శించారు.ముందుగా కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి వైయస్సార్ సర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వైయస్సార్ సర్కిల్ వద్ద మానవహారం ఆకారంలో నిలబడి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రాధమ్మ, మండల తాహసిల్దార్ క్రాంతి కుమార్, ఎంపీడివో రెడ్డయ్య, డిప్యూటీ ఎంపీడీఓ ఉషారాణి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఉద్యోగులు,విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురు అరెస్ట్

విశాలాంధ్ర -మదనపల్లె: రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లె గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా నడిచిన కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురు నిందితులను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర మీడియాకు తెలిపిన వివరాల మేరకు... అన్నమయ్య జిల్లాలోని మదనపల్లి పట్టణం ఎస్బిఐ కాలనీ కేంద్రంగా గ్లోబల్ ఆసుపత్రి యజమాని, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసిహెచ్ఎస్) డాక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో 15 మందితో కూడిన బృందం కిడ్నీ రాకెట్ లో ఉన్నట్లు పోలీసులు నిర్ధారించి, వారిలో ఆరుగురిని నిందితులను శనివారం సాయంత్రం అరెస్టు చేశామన్నారు. రాష్ట్రంలోని విశాఖపట్నం, ఆనందపురం మండలం, బొడ్డపాల్యానికి చెందిన సాడి కృష్ణ భార్య యమున (29)ని ఈనెల 9న పథకం ప్రకారం కిడ్నీ రాకెట్ లోని ముఠా సభ్యులు మదనపల్లి

2 లో

అన్నమాచార్యలో ప్లేస్మెంట్ వసూళ్ల రగడ

కళాశాల ఎదుట విద్యార్థుల ధర్నా

విశాలాంధ్ర-రాజంపేట : అన్నమాచార్య విశ్వ విద్యాలయంలో ప్లేస్మెంట్ పేరిట ఒక్కో విద్యార్థి నుంచి రూ 15 వేలు వసూళ్లకు పాల్పడి మరల ఫీజు రియంబర్స్మెంట్ నందు రూ 15 వేలు జమ చేసుకుంటున్నారని ఆగ్రహించిన విద్యార్థులు శనివారం విద్యార్థి సంఘాలతో కలిసి కళాశాల ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు మాట్లాడుతూ శ్రీనివాస రావు అనే ఉద్యోగి ప్లేస్మెంట్ కోసం తమ వద్ద ఒక్కొక్కరి నుంచి రూ 15 వేలు వసూలు చేసి పరారయ్యాడని తెలిపారు. కళాశాల యాజమాన్యం బాధ్యత వహించకుండా ఫీజు రియంబర్స్మెంట్ నుంచి మరలా రూ 15 వేలు కత్తిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లేస్మెంట్ ఉద్యోగిగా నియమించబడ్డ శ్రీనివాసరావు విద్యార్థుల నుంచి కోటిన్నరకు పైగా వసూలు

2 లో

నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని నిరసన

విశాలాంధ్ర-రైల్వేకోడూరు:తిరుమల పరకామణి కేసు ఫిర్యాదు దారుడు అప్పటి అసిస్టెంట్ విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్, ప్రస్తుత రైల్వే సిఐ వై సతీష్ కుమార్ ను తాడిపత్రి సమీపంలో హత్య చేసిన నిందితులను తక్షణం పట్టుకుని కఠినంగా శిక్షించి సతీష్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రాత్రి టోల్ గేట్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద, అల్లూరి సీతారామరాజు కాంస్య విగ్రహం వద్ద శాలివాహన సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో తీవ్ర నిరసన తెలిపారు.ఈ

2 లో

ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య అవకతవకలు

పేదలకు చికిత్స అందని ద్రాక్ష-ఇర్ఫాన్ బాష విమర్శ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అవినీతి కారణంగా పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాషా ఆరోపించారు. శనివారం ఆసుపత్రిని సందర్శించిన ఆయన మీడియాతో మాట్లా డుతూ ఆసుపత్రిలో డాక్టర్లు తక్కువగా ఉండడం, ముఖ్యంగా సీటీ స్కాన్, ఎంఆర్ఐ సేవలు పూర్తిగా నిలిచి పోయిన పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. రోజుకు 60%-%80 వరకు చేయాల్సిన ఎంఆర్ఐ, సీటీస్కాన్‌లు ఇప్పుడు 10-15కే పరిమితమై పోయాయని, ఆంక్షల కారణంగా పేద రోగులకు చికిత్స అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టులో కోట్ల రూపాయల అవినీతి ఎంఆర్ఐ-సీటీస్కాన్ కాంట్రాక్ట్‌లో భారీ అవినీతి చోటుచేసుకుందని ఇర్ఫాన్ బాషా ఆరోపించారు. ఇప్పటి వరకు ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వాల్సిన సేవలను, రోగుల నుంచి 3,000 చొప్పున వసూలు చేస్తు న్నారని, మొత్తం రూ.7 కోట్ల మేర ప్రజా ధనం దోచుకున్నార న్నారు. కాంట్రాక్టర్‌తో కలిసి సుమారు

2 లో

కడపలో 9 మంది గంజాయి విక్రేతల అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

కేసు, జమ్మలమడుగులో దొంగ తనం కేసు, కడపటౌన్‌లో పలు కేసులు, కర్ణాటక రాష్ట్రంలోని చిక్‌బళ్లాపూర్‌లో గంజాయి కేసులు నమోదయ్యాయి. సురభి మహేష్ పైన చిన్నచౌక్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ కూడా ఉంది. అతని పైన నమోదు అయిన కేసులలో అరెస్ట్ కాబడి జైలుకు వెళ్ళాడు. జైలులో ఉన్న సమయంలో అతనికి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఇంద్రజిత్ అనే వ్యక్తితో పరిచయం అయింది. తర్వాత కొత్త వ్యక్తులు అయిన ప్రస్తుతం అరెస్ట్ అయిన కిరణ్ కుమార్, రహంతుల్లా, అబ్దుల్ రజాక్, మనికంట, అల్తాఫ్ నాగేంద్ర, మన్సూర్, శివ ప్రశాంత్‌లతో ఒక గ్యాంగ్‌గా ఏర్పాటు చేసుకున్నారు. ఈ గంజాయి వ్యాపారంతో పాటుగా కర్నూలుకు చెందిన మెడికల్ షాప్ యజమాని నాగేంద్రతో చేతులు కలిపి, గంజాయితో పాటు మత్తు టాబ్లెట్లను యువతకు అమ్ముతూ, అక్రమ లాభార్జన పొందుతూ వచ్చారు. ఆ క్రమంలో వారి పైన కడప జిల్లా యస్.పి. నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, కడప టౌన్ డిఎస్పీ ఎ. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో వారి పైన నిఘా ఉంచారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట గంట సమయం కడప-రాజంపేట రోడ్‌లోని, డిటిసి సర్కిల్ వద్ద వీరు ఇంద్రజిత్ వద్ద నుండి కొనుగోలు తీసుకుని వచ్చిన గంజాయి, టాబ్లెట్లను కడప టౌన్‌లోని యువతకు అమ్ముకోవడానికి పంచుకుంటున్నారు. ముందస్తుగా సమాచారం రావడంతో వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఉద్యాన సహాయాధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అరెస్టు

మొదటి పేజీ తరువాయి

యంలో ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఉద్యాన సహాయాధిగా విధులు నిర్వహిస్తు న్నారన్నారు. కాగా తన క్లస్టర్ పరిధిలో సుమారు 125 మంది పింఛన్‌దారులకు సంబంధించి రూ.6.25 లక్షలు, విత్తనాలు రూ.10.74లక్షలు, అలాగే ఎరువు లకు సంబంధించి రూ.7.27లక్షలు స్వాహా చేశార న్నారు. సదరు బాధితుల ఫిర్యాదు మేరకు ప్రవీణ్ కుమార్‌రెడ్డిపై కేసు నమోదు చేశారని తెలిపారు.ఎస్పీ నచికేతన్ ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో పులి వెందుల రూరల్ సిఐ వెంకటరమణ, సింహాద్రిపురం ఎస్ఐ రవికుమార్‌లు కేసు దర్యాప్తును ప్రారంభించారన్నారు. దర్యాప్తులో భాగంగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం స్థానిక చందమామ దాబా వద్ద పట్టుబడ్డారన్నారు. ఇది వరకు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి నుంచి పింఛన్ రూ.60వేలు, ఎరువులకు సంబంధించి రూ.50వేలు మొత్తం రూ.1.10వేలు రికవరీ చేశామన్నారు. మిగిలిన మొత్తం ఆన్‌లైన్ గేములో పోగొట్టుకున్నారన్నారు. గతంలో రాయచోటి ప్రాంతంలో విధులను నిర్వహిస్తున్న సమయంలో అక్కడ కూడా రైతులు, ఉద్యోగుల నుంచి అప్పుచేశారన్నారు. అప్పు చేసిన సొమ్ము ఆన్‌లైన్ గేములో దుర్వినియోగం చేశారని తెలిపారు. ఎవ్వరూ అప్పు ఇవ్వకపోవడంతో ప్రభుత్వ సొమ్మును కాజేశారని తెలిపారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచినట్లు డిఎస్పీ వెల్లడించారు.

ఆరుగురు అరెస్టు

మొదటి పేజీ తరువాయి

గ్లోబల్ ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందన్నారు. అదే రోజే పతకం ప్రకారం డాక్టర్ల బృందం సిబ్బందితో కలిసి, యమునా తో పాటు మరొకరికి కిడ్నీ లను తొలగించి అమరచడం జరిగిందని చెప్పారు. ఒకరికి సక్సెస్ కాగా యమునా, ఆపరేషన్ వికటించి మృతి చెందడం జరిగిందని దర్యాప్తు తేలినట్లు డిఎస్పి మహేంద్ర పేర్కొన్నారు. ఈ కేసులో డాక్టర్ ఆంజనేయులు, ఎ2 బెంగళూరుకు చెందిన ఓ ముద్దాయి అయిన డాక్టర్, అలాగే మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని అపోలో డయాలసిస్ మేనేజర్ బాలరంగడు అలియాస్ బాలు, కదిరి డయాలసిస్ మేనేజర్ మెహరాజ్, కిడ్నీ రాకెట్ లో కీలక పాత్ర పోషించిన విశాఖకు చెందిన పెల్లి పద్మ,, కాకర్ల సత్య, యమునా ప్రియుడు సూరిబాబు లను అరెస్టు చేయగా, బెంగళూరు చెందిన కిడ్నీ రాకెట్ లో ప్రముఖ పాత్ర పోషించిన డాక్టర్ని అరెస్టు చేయాల్సి ఉందని చెప్పారు. ఈ కేసులో మరో ఎనిమిది మంది నిందితులు ఉన్నారని వారిని కూడా త్వరలోనే పక్క ఆధారాలతో అరెస్టు చేస్తామన్నారు.

శుభ్రత - మన బాధ్యత: టిడిపి

విశాలాంధ్ర-వేంపల్లి: పరిసరాల పరిశుభ్రత అనేది అందరి బాధ్యతనని కాబట్టి ప్రతి ఒక్కరూ చెత్తను రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వేయకుండా బాధ్యత తీసుకోవాలని టిడిపి మండల కన్వీనర్ రామ మునిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో చేపట్టిన స్వఛ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. అలాగే రోడ్లపై ఉన్న చెత్తను పారిశుధ్య కార్మికులతో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం- పరిశుభ్రత ఉద్యమం మాత్రమే కాదు ప్రజా శేయస్సుకు ఇదోక కొత్త మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మిఎంపిడిఓ కుళాయమ్మ, డిప్యూటీ ఎంపీడీవో రామమోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం రెడ్డి, మైనార్టీ మండల కన్వీనర్ తెలంగాణ వలి, టిడిపి నేతలు మహమ్మద్ ఇనాయతుల్లా, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, జబిబుల్లా, డక్కా రమేష్, శ్రీనివాసులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లేస్మెంట్ వసూళ్ల రగడ

మొదటి పేజీ తరువాయి

చేశారని, ఇప్పుడు యాజమాన్యం తమకు సంబంధం లేదని చెప్పడం విద్యార్థులను మోసగించడమేనని అన్నారు. తమకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు నేతి నాగేశ్వర, విద్యార్థులు పాల్గొన్నారు.

చమర్తి జగన్మోహన్ రాజుకు వినతి పత్రం

అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఆర్థిక దోపిడీపై విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ సర్వేపల్లి, పిడిఎస్యు జిల్లా నాయకులు నేతి నాగేశ్వర, టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు పోలి శివకుమార్ తదితరులు అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి శనివారం టిడిపి కార్యాలయంలో చమర్తి జగన్మోహన్ రాజును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఫీజు రియంబర్స్మెంట్ కు సంబంధం లేకుండా విద్యార్థులంతా కళాశాల యాజమాన్యానికి ఫీజులు కట్టామని, 2021-2025 బ్యాచ్ కు చెందిన విద్యార్థుల క్యాంపస్ రిక్రూట్మెంట్ శిక్షణ పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి రూ 15 వేలు కళాశాల యాజమాన్యం వసూలు చేసి అడ్డగోలుగా వ్యవహరిస్తోందని విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు ఆరోపించారు. చమర్తి మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ఉంటానని, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

ఆసుపత్రిలో వైద్య అవకతవకలు

మొదటి పేజీ తరువాయి

7 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు ఆరోపించారు.

ప్రతిరోజూ రోగులు అవస్థలు:ఒక సాధారణ పేద మనిషి పరీక్ష కోసం రోజులు రోజులు తిరగాల్సి వస్తోంది. ఒక సిటీ స్కాన్ చేయించు కోవాలంటే తప్పనిసరిగా అడ్మిట్ అవ్వాలనే కొత్త నియమాలు పెట్టి ప్రజలను వేధిస్తున్నారు. ఈ నియమాలు ఎక్కడున్నాయి? ఎవరు పెట్టారు?అని ఆయన ప్రశ్నించారు.

భాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్: ఎన్ఆర్ఐ అకాడమీ ఆఫ్ సైన్స్ విజయవాడ యాజమాన్యం, పువ్వాడి భాస్కర్, దామోదర్ గుప్తా ప్రొద్దుటూరు ప్రజల దగ్గర దోచుకున్న సొమ్మును తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేసిన ఇర్ఫాన్ బాషా. ఈ అవినీతి వ్యవహారానికి బాధ్యులు ఎవరో ప్రభుత్వం వెంటనే వెల్లడించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అక్రమంగా వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వాలని, కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్ చేయాలన్నారు.

ప్రజలకు ఇర్ఫాన్ బాషా హామీ:

ప్రతి పేదవాడికి న్యాయం జరిగే వరకు మేము పోరాడుతాం. ఆసుపత్రిలో ఏ ఒక్కరు అయినా లంచం అడిగితే వెంటనే మాకు తెలియజేయండి. మీ తరఫున నిలబడి చర్యలు తీసుకునే బాధ్యత మా మీద ఉంటుంది అని చెప్పారు. జిల్లా అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామని, ప్రతీ వారం ఆసుపత్రిని సందర్శించి పరిస్థితిని సమీక్షిస్తామని ఇర్ఫాన్ బాషా ప్రకటించారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి ఉషా కిరణ్ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. బాలల దినోత్సవాలను పురస్కరించుకుని ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు కరస్పాండెంట్ రమణారెడ్డి తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నస్ఫూర్తితో విద్యార్థులు ఎదగాలని ఆయన కోరారు.

కఠినంగా శిక్షించాలని నిరసన

మొదటి పేజీ తరువాయి

సందర్భంగా శాలివాహన సంఘం నాయకులు మాట్లాడుతూ తిరుపతిలో జరిగే సిఐడి విచారణకు హాజరయ్యేందుకు సతీష్ బయల్దేరి మార్గమధ్యంలో మరణించడం అనుమానాలకు దారితీస్తోందన్నారు. నిందితులను పెట్టుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని శాలివాహన సంఘం నాయకులు హెచ్చరించారు.

రాజేశ్వరమ్మకు శ్రద్ధాంజలి

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలం, వీరన్న గట్టుపల్లి గ్రామానికి చెందిన రాచవీటి మారెన్న సతీమణి రాచవీటి రాజేశ్వరమ్మ అనారోగ్యంతో శుక్రవారం స్వర్గస్తులయ్యారు. రాజేశ్వరమ్మ భౌతిక కాయానికి రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న, చిన్నకోట్ల నాగరాజు ,ఐచర్ రమణ ,వినయ్ తదితరులు శ్రద్ధాంజలి ఘటించారు.రాజేశ్వరమ్మ పవిత్రాత్మకు ప్రశాంతిని పరమేశ్వరుడు ప్రసాదించాలన్నారు.రాజేశ్వ రమ్మ కుమారులు పవన్, తేజ, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఘనంగా రవీంద్రనాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వేంపల్లి: కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి 64వ పుట్టిన రోజును శనివారం వేంపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాజ్యసభ మాజీ సభ్యులు తులసి రెడ్డి మాట్లాడుతూ మానవజన్మ ఎంతో ఉత్కృష్టమైనదని ,ఈ ఉత్కృష్టమైన మానవ జన్మలో రవీంద్రనాథ్ రెడ్డి 63 సంవత్సరాలు పూర్తి చేసుకుని మంచివాడుగా పేరు తెచ్చుకున్నాడని అన్నారు. రాబోవు సంవత్సరాలలో కూడా పదిమందికి మంచి చేసి శభాష్ రవీంద్రనాథ్ రెడ్డి అనిపించుకోవాలని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న, బండారు వెంకటేశు ,బద్రీనాథ్ , చిన్నకోట్లనాగరాజు, ఐచర్ రమణ, వినయ్ ,చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-వేంపల్లి: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో శనివారం భక్తులకు అన్నదానం చేశారు. ఉత్తరప్రదేశ్ వాసి రామ్‌దిన్ ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఏటా కార్తీకమాసం పురస్కరించుకుని భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం రామ్‌దిన్‌కు పరిపాటి, ఈ క్రమంలో శనివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 6వేల మంది భక్తులు పాలొన్నట్లు రామ్‌దిన్ తెలిపారు. గత ఏడాది కంటే ఈ దఫా మరో వెయ్యి మంది భక్తులు వచ్చారని దిన్ వెల్లడించారు. ఉదయం 8 నుంచి రాత్రి 8గంటల వరకు అన్నదానం నిర్వహించామన్నారు. రామ్‌దిన్ సేవానిరతిని భక్తులు ప్రశంసించారు. కార్యక్రమంలో గండి ఈఓ వెంకట సుబ్బయ్య, మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, రామ్ దిన్ బంధువులు, రాజ నరసింహారెడ్డి.. త్రివేణి. పద్మావతి. పూర్విక. గ్రీష్మంత్ రాజ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IVth ADDL. DIST. JUDGE, KADAPA

M.V.O.P. No.338/22

Veeramreddy Hanumanthu Reddy
... Petitioner

(Vs)

Lebaku Venkata Ramana, S/o Yanadi, aged above 32 years, Hindu, Driver, R/o D.No. 2/43, A.R.P.C. No. 3082, Malama Puram (Vi & Po), Chitvel (Man), Annamaiah District.
...Respondent No.3

NOTICE

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా వాదికి, పై ప్రతివాది యొక్క బొలేరో గూడ్సు వెహికల్ ఆక్సిడెంటులో కలిగిన గాయములకు గాను, వాదిపై ప్రతివాదిపైన దాఖలు చేసిన పిటిషను వాయిదా 03-12-2025వ తేదిన వున్నది. కావున పై ప్రతివాది 03-12-2025వ తేదిన ఉదయం 10-30 గంటలకు వకీలు ద్వారా గాని, లేక ఖుద్దున గాని పై కోర్టు నందు హాజరై ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షముగా తీర్మానించబడును.

ఇట్లు,

యం.రామాంజనేయరెడ్డి

అడ్వకేట్, కడప.

దాతల సహకారం అభినందనీయం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: స్థానిక పశు సంవర్ధక శాఖ ఆసుపత్రిలో దశబ్దాలుగా పశువుల బోను ఆరు బయట ఏర్పాటు చేయడంతో వర్షం, మండు వేసవిలో సైతం పశువులకు అక్కడే చికిత్స అందించేవారు ఈ విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన సీఎస్ఆర్ సంస్థల అధినేత చింతల శ్రీధర్రెడ్డి తన సొంత నిధులతో ఆసుపత్రిలోని పశువుల బోనుల వద్ద నూతన షెడ్డును ఏర్పాటు చేయించి ఆసుపత్రికి అప్పగించారు. శనివారం ఈ షెడ్డును ఆసుపత్రి సహాయ సంచాలకులు విశ్వేశ్వరరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాత సహకారం అభినందనీయమన్నారు. మూగజీవాల సంరక్షణ కోసం ఈ షెడ్డు ఎంతగానో ఉపయోపడుతుందన్నారు. దాత శ్రీధర్రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని బాల బాలికల గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎన్.ఉమాదేవి ఆధ్వర్యంలో శనివారం నాడు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతు సత్య బాబు గ్రంథాలయం విజ్ఞాన భాండాగారం అని, ఇది మనకు కొత్త పుస్తకాలను పరిచయం చేయడమే కాకుండా మన జ్ఞానాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రంలో జింకా సుబ్రమణ్యం, ఉపాధ్యాయులు, 42 మంది విద్యార్థులు మరియు ఉమాదేవి పాల్గొన్నారు.

సిద్ధారెడ్డిని పరామర్శించిన తెలుగు యువత

విశాలాంధ్ర-సంబేపల్లె:యువగలం సభ్యులు మండిపల్లి సిద్ధారెడ్డి తండ్రి మండిపల్లి నారాయణరెడ్డి ఇటీవల మరణించడంతో శనివారం తెలుగు యువత సభ్యులు సిద్ధారెడ్డిని పరామర్శించారు. నారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. మండిపల్లి నారాయణరెడ్డి మృతి బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని తెలియజేశారు. పరామర్శించిన వారిలో రాజంపేట తెలుగు యువత కార్యదర్శి పొత్తూరి అశోక్ చౌదరి, సుబ్బరాజు యాదవ్, రెడ్డి శేఖర్ నాయుడు, రోడ్డ శంకర్, కిరణ్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మోడీ హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విలేఖరిపై దాడి ఘటనలో కేసు నమోదు

విశాలాంధ్ర-బి.కొత్తకోట : స్థానికంగా ఉండేవిలేఖరిపై జరిగిన దాడి ఘటనకు సంబంధించి పోలీసులు మొటుకు శివ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు.గత నెల 12వ తేదీన జరిగిన ఈ సంఘటనపై బాధిత విలేఖరి మిట్టపల్లి వెంకటరమణారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయగా, విచారణ అనంతరం శివపై దాడి, బెదిరింపులు,విధి నిర్వహణలో ఉన్న విలేఖరి పనిలో అంతరాయం కల్గించిన కేసులు నమోదు చేసినట్టు బి కొత్తకోట పోలీసులు తెలిపారు.ఫిర్యాదుదారుడు తన వార్తా సేకరణలో భాగంగా సమాచారం సేకరిస్తుండగా, అనవసర వివాదం సృష్టించి, శారీరకంగా దాడి చేయడమే కాకుండా ప్రాణహానీ గురయ్యేలా బెదిరించాడని పేర్కొన్నారు.ఘటన తర్వాత ప్రజల్లో కూడా ఆందోళన నెలకొంది.పోలీసులు కేసును సీరియస్‌గా తీసుకొని, పూర్తిస్థాయిలో దర్యాప్తు ప్రారంభించినట్టు తెలిపారు. విలేఖరులపై దాడులను సహించబోమని,బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.ఈ ఘటనపై స్థానిక మీడియా సంఘాలు తీవ్రంగా ఖండించి,విలేఖరుల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి.

పట్టణం గుండా ఆర్టీసీ బస్సులు నడపాలి

కళాశాలకు, పాఠశాలలకు మరియు ప్రభుత్వ కార్యాలయాలకు పోవాలి అంటే ప్రైవేట్ వాహనాలే దిక్కు

విద్యార్థులు మరియు గ్రామీణ ప్రాంత ప్రజలపై ఆర్థిక భారం

ఉన్నతాధికారులు స్పందించాలని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ డిమాండ్

విశాలాంధ్ర -పీలేరు పట్టణం గుండా ఆర్టీసీ బస్సులు నడపాలి అని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ , జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ ఆధ్వర్యంలో పీలేరు ఆర్టీసీ డిపో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. తదుపరి అసిస్టెంట్ డిపో మేనేజర్ ధనుంజయులుకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ పిలేరు పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులను సాకు చూపుతూ ఆర్టీసీ బస్సులు పట్టణమధ్య గుండా నడపడం లేదు అని అన్నారు. దీనివల్ల రోజూ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే అనేక మంది విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలియజేశారు. మదనపల్లి మార్గం నుంచి పీలేరుకు వచ్చే బస్సులు హైవే గుండా నేరుగా ఆర్టీసీ బస్టాండ్కు వెళ్లిపోవడం వల్ల పట్టణానికి నేరుగా బస్సు సౌకర్యం లేకుండా పోయింది. దీనివల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు బస్టాండ్ వరకు వెళ్లి, అక్కడి నుంచి మళ్లీ నడుచుకుంటూ లేదా ఆటోలను తీసుకుని విద్యాసంస్థలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఆర్టీసీ బస్సులు పట్టణంలోకి మునుపటిలానే వస్తే, విద్యార్థులు కళాశాలల సమీపంలోనే దిగే అవకాశం ఉంటుంది. ఇది వారికి సమయాన్ని, ఖర్చును ఆదా చేస్తుంది తెలిపారు.అలాగే పీలేరు పట్టణంలో ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు ఎమ్మార్వో కార్యాలయం, పోలీస్ స్టేషన్, కోర్టు,రిజిస్టర్ కార్యాలయం ,ఎంపీడీవో కార్యాలయం , హౌసింగ్ కార్యాలయం , మండల విద్యా శాఖ అధికారి కార్యాలయం మొదలైనవి పట్టణంలోనే ఉన్నాయి. ప్రస్తుతం బస్టాండ్ వద్ద బస్సులు ఆగుతున్నందున ప్రజలు పని కోసం ఈ కార్యాలయాలకు వెళ్లాలంటే తప్పనిసరిగా ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇది వారికి ఆర్థికభారంగా మారుతోందన్నారు. పట్టణంలో ఆర్టీసీ బస్సు సేవలను తిరిగి పునరుద్దరిస్తే విద్యార్థులు, ప్రజలు, ఉద్యోగులు అందరికీ ఎంతో ఉపశమనంగా ఉంటుంది. పూర్వంలాగా బస్సులు పట్టణం గుండా తిరగడం అవసరం. కావున, పీలేరు పట్టణంలో ఆర్టీసీ బస్సు మార్గాలను తక్షణం పునరుద్ధరించి ప్రజలకు, విద్యార్థులకు సౌకర్యం కల్పించ వలసిందిగా విద్యార్థి సంఘం తరపున కోరుతున్నాము అని అన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంద కిషోర్, వాసు, నీరజ్, లికిత్ గురు, రామ్, గోకుల్, లక్ష్మణ్, షాన్వాజ్, ఉస్మాన్, రకీబ్, షబీర్, ఆఫాన్, చరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

10వ రోజు ముగిసిన రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్జిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీకి చెందిన గుత్తేదారుడు సుమారు 1కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా శనివారం 10వ రోజు మునిసిపల్ వైస్ చైర్మన్ చింతకుంట ఖాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో మైనారిటీ నాయకులు టప్పా గైబుస, ఇద్రిస్, లిబర్టీ గైబుస, ఖదీర్, సబ్దార్, షాబీర్, సమీర్, సుల్తాన్, ఖాజా (దర్గా), నాగుర్, గని భాయ్, ఇస్మాయిల్, టీపు ఖాన్, రఫీ, మహబూబ్ హుస్సేన్, జిలాన్ (టౌన్ బ్యాంకు), మొబైల్ జోన్ జమాల్, చాంద్ బాషా(నడింపల్లి), మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మరియు తోగటవీర క్షత్రియ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రవిచంద్రలు పండ్ల రసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు.

స్వచ్ఛత ప్రతిరోజు పాటిద్దాం

విశాలాంధ్ర-సంబేపల్లె:: మన చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరిలోనూ మార్పు రావాలి ప్రతిరోజు స్వచ్ఛతను పాటించాలని, రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కందూరి నాగేశ్వర నాయుడు తెలిపారు. శనివారం సంబేపల్లె మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛందర స్వర్ణాంధ్ర అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు స్వచ్ఛత హీ సేవ, ర్యాలీ జెండా ఊపి చేపట్టారు. మానవహారంగా ఏర్పడి అందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించి పరిశుభ్రత మీద ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలనేది స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

ఆధార్ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు

విశాలాంధ్ర-సంబేపల్లె: మండల వ్యాప్తంగా 17 నుంచి 26వ తేదీ వరకు ఆధార్ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో టి.వెంకట సుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. 0 నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కొత్త ఆధార్ కార్డు నమోదు, 5 నుండి 15 సంవత్సరాలలోపు పిల్లలకు వేలిముద్రల అప్ డేట్ , ఆధార్ నందు చిరునామా, ఫోటో మార్పులు, ఫోన్ నెంబర్ లింకు బయోమెట్రిక్ అప్ డేట్ చేయడం జరుగుతుందన్నారు, మండల వ్యాప్తంగా గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలు కళాశాలలు, స్కూల్స్ లో ఆధార్ ఎన్రోల్మెంట్ చేయడం జరుగుతుందన్నారు. దేవపట్ల, శెట్టిపల్లి, సంబేపల్లె ప్రధానోపాధ్యాయులు పిల్లలకు సంబంధించిన ఆధార్ పై స్పందించాలని తెలియజేశారు. ఇందుకు సంబంధించి మండల విద్యాశాఖ అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని విని

చెరువులపై కబ్జాలు మళ్లీ తెరపై

వెంటనే సర్వే చేసి హద్దురాళ్లు వేసి రక్షించాలని మాల మహానాడు డిమాండ్.

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు మండలంలో గ్రామకంఠ భూములు, చెరువులపై జరుగుతున్న అక్రమ కబ్జాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న పీలేరు పట్టణం చుట్టుపక్కల గ్రామాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొరలు చాచడంతో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన చెరువులు, గ్రామకంఠ భూములు వేగంగా కనుమరుగవుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.చెరువులను పూడ్చి చదును చేసి, గ్రామకంఠ భూములను కబ్జా చేసి ప్లాట్లుగా మార్చేస్తున్న దృశ్యం తీవ్రంగా ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. గతంలో కూడా గ్రామకంఠ భూములను అక్రమంగా ఆక్రమించి ప్లాట్ల రూపంలో విక్రయించిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇటువంటి చర్యలపై రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.చెరువులను సంరక్షించితే భూగర్భజలాలు అభివృద్ధి చెందుతాయని, కాబట్టి కబ్జాకు గురైన చెరువులకు తక్షణమే హద్దురాళ్లు వేసి రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. పీలేరు మండలంలో గ్రామకంఠ భూములు, చెరువులకు సమగ్ర సర్వే నిర్వహించి హద్దురాళ్లను ఏర్పాటు చేసి, రైతులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తుమ్మల ధరణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

విశాలాంధ్ర-కలికిరి: అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందగా తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కలికిరి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ అనిల్ కుమార్ శనివారం సాయంత్రం 6 గంటలకు తెలిపారు. రోడ్డు ప్రమాదం పై సీఐ అనిల్ కుమార్ మృతుడి బంధువుల సమక్షంలో సంఘటన స్థలంలోనూ, మృతదేహం పై గల గాయాలను పరిశీలించి శనివారం విచారణ చేశారు.

పుట్టినరోజు వేడుకలో తులసి రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం మాజీ రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య కుమార్తె లతిక జన్మదిన వేడుక శనివారం కడపలో ఘనంగా జరిగింది. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిరంజీవి లతీకను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న,పాల్ సుధాకర్, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల కోసం పోరాడిన మహనీయుడు బీర్సా ముండా

విశాలాంధ్ర-రాయచోటి:ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బీర్సా ముండా అని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు కొనియాడారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ఆదివాసీల్లో తొలి విప్లవ వీరుడైన బీర్సా ముండా జయంతిని పురస్కరించుకొని జన జాతీయ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి బీర్సా ముండా, బాబాసాహెబ్ అంబేద్కర్, సేవాలాల్ మహారాజ్, చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన బీర్సా ముండా జయంతి నవంబర్ 15ను జన జాతీయ గౌరవ దివస్ గా జరుపుకోవడం, వారిని స్మరించుకోవడం ఆనందదాయకమన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తేజస్విని మాట్లాడుతూ బిర్సా ముండా జయంతిని జన జాతీయ దివస్ గా భారత కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని, ఈ గుర్తింపు ఆదివాసీలందరూ గర్వించదగ్గ విషయమన్నారు. చెట్ల పెంపకం, పుష్ప నివాళి సంబరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా కార్యక్రమాలు, సాంప్రదాయ గిరిజన నృత్య కార్యక్రమాలు, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం జిల్లా రెవెన్యూ అధికారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, జిల్లాలోని గిరిజన సంక్షేమ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాలికలను రక్షిద్దాం బాలికలను చదివిద్దాం

విశాలాంధ్ర-కలికిరి : కలికిరి ఐ సి ఓ ఎస్ ప్రాజెక్ట్ వాల్మీకిపురం మండలం కలికిరి గురుకుల పాఠశాలలో మండల స్థాయి బాలికలను రక్షిద్దాం చదివిద్దాం అనే నినాదం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ భారతి మాట్లాడుతూ బాలికలపై ఏ విధంగా రక్షణ కల్పించే కోవాలని బాలికలభత ప్రతి ఒక్కరూ శ్రద్ధగా వహించి ముందుచూపుతో బాలికలకు చదివించే విధంగా ప్రయత్నించాలని కోరారు ప్రిన్సిపాల్ సోమశేఖర్ మాట్లాడుతూ అన్ని రంగాలలో బాలికలు విద్యా మూలంగా క్రమశిక్షణ పట్టుదల ఏకాగ్రత ఉన్నప్పుడే బాధ్యతగా సమాజంలో మెలగ తారని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రిన్సిపాల్ శోభారాణి ఉపాధ్యాయులు అంగన్వాడీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబును కలిసిన మాజీ సర్పంచ్ రియాసత్

విశాలాంధ్ర- పెద్దతిప్పసముద్రం: సీఎం చంద్రబాబునాయుడుని కలిసిన పిటిఎం మాజీ సర్పంచ్ మైనార్టీ నాయకుడు రియాసత్. మైనార్టీల అభివృద్ధి మండల అభివృద్ధి సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. త్వరగా పార్టీ ఇన్చార్జి నియమించాలని కోరినట్లు తెలిపారు.

ఆంజనేయ స్వామికి ఘనంగా ఆకు పూజ

విశాలాంధ్ర- పెద్ద తిప్ప సముద్రం : స్థానిక విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి ఆకు పూజ ప్రత్యేక అభిషేకాలు, వడమాల కార్యక్రమాలు సేవకుడు పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

బకాయిలు వెంటనే విడుదల చేయాలి - బీటీఏ

విశాలాంధ్ర - వీరబల్లి : దీర్ఘకాలికంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న పిఆర్సీ,డిఏ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పల్లం రామచంద్ర,రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ రజాక్,జిల్లా అధ్యక్షుడు రాయచోటి రవిశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం. రాయచోటి డివిజన్ రాయచోటి మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి బీటీఏ సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా హాజరైన బీటీఏ రహ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రభుత్వం పై ద్వజమెత్తారు,పిఆర్సీ గడువు ముగిసి రెండున్నర సంవత్సరాలు అయిన ఇంతవరకు కమీషన్ కూడా వేయకపోవడం,పెండింగ్లో ఉన్న మూడు డిఏలు విడుదల చేయలేదన్నారు. జిల్లా ట్రెజరర్ గోపాల్ దాస్ రాజశేఖర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏవి రమణ జిల్లా ఉపాధ్యక్షులు పొగడతోట రవిశంకర్లు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు సీ.ఐ. రమణా రెడ్డి కౌన్సిలింగ్

విశాలాంధ్ర - మైదుకూరు : జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు శనివారం మైదుకూరు టౌన్ సీఐ కె.రమణా రెడ్డి అంకాలమ్మ గుడి దగ్గర ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదు. యూనిఫామ్ తప్పనిసరిగా ధరించి ఆటో నడపాలి. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి ఇన్స్యూరెన్స్, ఫిట్ నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి. డ్రైవర్ సీటు ప్రక్కన అదనపు సీట్లు పెట్టుకొని ప్రయాణికులను ఎక్కించుకోరాదు.మోటార్ వాహనాల చట్టం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వీరమల్లమ్మ గుడి ప్రారంభోత్సవంలో బీజేపీ జిల్లా నేతలు

విశాలాంధ్ర-పెద్దమండ్యం : మండలంలోని పాపయ్యపల్లి పంచాయతీలో నూతనంగా నిర్మించిన వీర మల్లమ్మ గుడి ప్రారంభోత్సవానికి అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపిపల్లి పంచాయతీలో గతంలో లక్ష్మీనరసింహస్వామి గుడిలో పూజలకు ఆహ్వానించారని తర్వాత అదే పంచాయతీలో గంగమ్మ గుడికి ప్రారంభోత్సవానికి ఆహ్వానించడం ఆనందంగా ఉన్నదని అలాగే మండలంలో ఇలాంటి దైవ కార్యములో పాల్గొనడం ఎంతో పుణ్యమని ఇలాంటి కార్యక్రమాలకు ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉన్నదని ఆయన తెలిపారు. అలాగే గ్రామంలో ఎలాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్తో పాటు మండల బిజెపి అధ్యక్షుడు లక్ష్మీనారాయణ. మండలంలో బిజెపి సీనియర్ నాయకులు గల్లా నారాయణ, శ్రీరాములు, గ్రామ నాయకులు దేవాలయ చైర్మన్, ప్రజలు పాల్గొన్నారు.

మినీజిమ్ మరమ్మతులు చేయించాలి : కమిషనర్‌కు విజ్ఞప్తి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి చొరవ తీసుకొని కడప నగరంలోని ఆర్స్ కళాశాల మైదానంలో వాకర్లకు. ఏర్పాటు చేసిన మినీ జిమ్ లో చిన్న చిన్న రిపేర్లు ఉన్నాయని వాటిని సరి చేస్తే ప్రజలకు ఉపయోగపడతాయని పలువురు వాకర్స్ అభిప్రాయపడుతున్నారు. కడప నగరంలోని నలుమూలల నుండి ఆర్స్ కళాశాల మైదానంలో ఉదయం, సాయంత్రం వాకర్స్ వస్తారని వారికి అనుగుణంగా అప్పటి కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ మినీ జిమ్ నగర ప్రజల కొరకు ఏర్పాటు చేశారని అభిప్రాయపడ్డారు. అందుకు అనుగుణంగా వాకర్స్ వందల సంఖ్యలో మినీ జిమ్ ను వాడుతున్నారని వాటికి చిన్న చిన్న మరమ్మతులు ఉన్నా యని వాటిని కమిషనర్ మనోజ్ రెడ్డి చొరవ తీసు కొని చిన్న చిన్న మరమ్మ తులు చేస్తే ప్రజలకు మళ్లీ అవి వాడుకలోకి వస్తాయని లేదంటే అలానే నిరుప యోగంగా ఉండి శిథిలా వస్థకు చేరుతాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. కడప నగరంలో నివసిస్తున్న ఎంతోమంది యువకులు వృద్ధులు మధ్య తరగతి వయసు వారు ప్రతినిత్యం ఒత్తిడితో ఎన్నో సమస్యలతో ఉన్నప్పటికీ ప్రతిరోజు ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా ఒత్తిడిని తగ్గించుకునేందుకు ఈ ఆర్స్ కళాశాల మైదానం ఉపయోగపడుతుదని నగరంలో అతి పెద్దదైన ఆర్ట కళాశాల మైదానం కడప నగర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నందున ఎక్కువమంది ఈ మైదానంలోనే వాకింగ్ చేస్తున్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందాం

విశాలాంధ్ర-పెద్దతిప్ప సముద్రం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం ఎంపీడీవో అబ్దుల్ కలాం ఆజాద్ అన్నాడు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా సచివాలయ, విద్యాశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు బస్టాండులో మానవహారం నిలబడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ నారాయణ, తాసిల్దార్ శ్రీ రామ్ నాయక్, గ్రామ కార్యదర్శులు ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లిలో 58వ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-వీరబల్లి : స్థానిక గ్రంథాలయ కార్యాలయంలో గత రెండు రోజుల నుండి 58వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ వారోత్సవాలు లైబ్రరీ అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయి అన్నారు. శనివారం విద్యార్థులు పాల్గొని పలు విషయాలపై లైబ్రరీ అధికారితో చర్చించారు.

పుస్తకాలను చదవడం ద్వారానే జ్ఞానోదయం

విశాలాంధ్ర-వాల్మీకిపురం : గ్రంథాలయంలోని కొత్త కొత్త పుస్తకాలను చదవడం ద్వారా విద్యార్థులు, యువత ప్రపంచంలో జరిగే కొత్త కొత్త విషయాలను తెలుసుకోవడంతో పాటు జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని స్థానిక గ్రంథాలయాధికారి రమాపతి అన్నారు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ విద్యార్థులను ఉద్దేశించి రమాపతి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నవయస్సు నుంచినే సమయాన్ని వృథా చేయకుండా పుస్తకాలను చదవాలని సూచించారు.

మిట్స్‌లో సహకార దేవోప్స్ సంస్కృతి, పద్ధతులపై అవగాహన

విశాలాంధ్ర-మదనపల్లె: మిట్స్ లో సుస్థిర ఆవిష్కరణ, సహకార దేవోప్స్ సంస్కృతి, పద్ధతులు అనే అంశంపై అతిధి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బెంగుళూరుకు చెందిన ఐ.టి కన్సల్టెంట్, డేటా పేమెంట్ సర్వీసెస్,సత్య పళనిసామి మాట్లాడుతూ దేవ్ ఆప్స్ అనేది సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, ఐటి ఆపరేషన్ల సమన్వయాన్ని పెంచేందుకు, ఉత్పాదకతను మెరుగుపరచడానికి, వేగంగా గుణాత్మకమైన సేవలను అందించడానికి ఉపయోగించే సాంకేతిక నిర్మాణ మార్పు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.కుసుమ, కోఆర్డినేటర్స్ కె.పుగజరాసి, డాక్టర్ కె.నిర్మల దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

" సహనం ".. మన జీవన విధానం

- మనసును నిలిపే బలం
- కోపాన్ని జయించే ఆయుధం
- జీవితం నేర్పించే పాఠం
- విజయం వెనుక దాగి ఉన్న రహస్యం
- నేడు అంతర్జాతీయ సహన దినోత్సవం

విశాలాంధ్ర-కడప: ప్రతి మనిషి జీవితంలో అత్యంత అవసరమైన గుణం సహనం. భావోద్వేగాలు ఉధృతంగా ఉన్న కాలంలో మనకు మనమే నిగ్రహం పెట్టుకుని, ఎదుటివారిని అర్థం చేసుకుని, మాటలకైనా, పనులకైనా స్పందించే ముందు ఓ క్షణం ఆలోచించడం సహనం అసలు సారాంశం. ప్రతి సంవత్సరం నవంబర్ 16వ తేదీన సహనం దినోత్సవాన్ని జరుపుకుంటారు. సమాజంలో సహనాన్ని ప్రోత్సహించడానికి, అసహనం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఆదివారం జరుపుకునే సహనం దినోత్సవం మనకు మనం ఒకసారి వెనక్కి తిరిగి చూసుకునే రోజు. కుటుంబం, పాఠశాల, ఉద్యోగం, రాజకీయాలు, సామాజిక వేదిక, ప్రతి చోటా సమస్యలు ఉంటాయి, అభిప్రాయ భేదాలు ఉంటాయి. కానీ వాటిని పరిష్కరించడానికి అవసరమయ్యేది గొడవలు కాదు..సహనం, వినికిడి, పరస్పర గౌరవం. సహనం ఉన్న చోట సంభాషణలు మెరుగవుతాయి, అవగాహన పెరుగుతుంది, కుటుంబ బంధాలు బలపడతాయి, పిల్లల్లో మంచి సంస్కారం పెరుగుతుంది, సమాజంలో శాంతి నెలకొంటుంది ఇది ఒక్కరోజు పాటించాల్సిన గుణం కాదు. ప్రతీ రోజు అలవాటు చేసుకోవాల్సిన జీవన విధానం. కోపం ఒక క్షణంలో నష్టం చేస్తుంది కానీ సహనం జీవితకాల ప్రయోజనం అందిస్తుంది. ఈ సహనం దినోత్సవం సందర్భంగా మనమందరం చిన్న నిర్ణయం తీసుకుందాం.. మాట మాట్లాడే ముందు ఒకసారి ఆలోచిస్తాం, ఎదుటివాడి భావాలు గౌరవిస్తాం, కష్టమైన సందర్భాల్లోనూ శాంతిగా స్పందిస్తాం, ఈ చిన్న ప్రయత్నమే పెద్ద మార్పుని తీసుకొస్తుందని ఆశిద్దాం.

స్వచ్ఛ ఆంధ్ర మనందరి బాధ్యత : రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : స్వచ్ఛ ఆంధ్ర మనందరి బాధ్యత అని అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం బ్రహ్మంగారిమఠంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్రను మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. అందులో భాగం గానే ఎంపీడీఓ కార్యాలయం, పరిసరాలలో ఉన్న కంపచెట్లను తొలగించారు. పంచాయతీల్లో కూడా స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ గంపా వెంకట సుబ్బయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, పంచాయతీరాజ్, పాల్గొన్నారు.

మునగసాగు మంచి జీవనోపాధి

విశాలాంధ్ర- వీరబల్లి : మునగ సాగు వల్ల రైతులకు ఎంతో మంచి ఆదాయం అని అన్నమయ్య జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ మునగ సాగు వల్ల రైతులకు ఎంతో మంచి ఆదాయం అనిడైరెక్టర్ నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం ఒదివీడు యర్రంరాజుగారిపల్లికు చెందిన గంగరాజు పొలంలో మునగ విత్తనాలు నాటు పనిని పరిశీలించారు. మునగ ఆకు ప్రోసెసింగ్ యూనిట్ వీరబల్లి మండల రైతు సమాఖ్య ఆధ్వర్యంలో అతిత్వరలో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. మునగ పౌడర్ తో 100 రకాల ఉత్పత్తులు తయారై అమెరికా, జర్మనీ, ఇంగ్లాండ్ తదితర దేశాలకు ఎగుమతులు జరుగుతున్నాయాన్నారు. మునగ రెండు సంవత్సరాలకు 1.17 లక్షలు వస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో జీవనోపాదుల జిల్లా మేనేజర్ గంగార్జున, ఏపీయం ఖాదర్‌వలి, సీసీ గంగాధరం, యాంకర్ పర్సన్ అనిత, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు

విశాలాంధ్ర- పోరు మామిళ్ల రూరల్ : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో వైఎస్సార్ జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలకు జరిగిన నేడు పోరు మామిళ్ళలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి ఆధ్వర్యంలో "జాబ్ మేళా" జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్ప నాధికారి సురేష్ కుమార్ మాట్లాడతూ ప్రతినెలలో జాబ్ మేళా జిల్లాలోని అన్ని ప్రాంతాలలో జాబ్ మేళా నివర్వహిస్తామని, విద్యార్హ తలకు అనుగుణంగా ఈ జాబ్ మేళాకు హాజరై మీకు నచ్చిన ఉద్యోగంలో స్థిరపడాలని అన్నారు. జిల్లా నైపుణ్యాధికారి విజయ్ వినయ్ కుమార్ హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నిరుద్యోగ యువతి యువకులకు ప్రభుత్వం జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని అందరూ సద్వినియోగం చేసుకోవలని తెలిపారు. ప్రిన్సిపాల్ రామిరెడ్డి గారు మాట్లాడుతూ జాబ్ మేళాలో 12 కంపెనీలు పాల్గొన్నాయని దాదాపు 315 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో మొత్తం 136 మంది ఎన్నికయ్యారని, ఎన్నికైన వారికి ఆయా కంపెనీల ప్రతినిధులు నియామక పత్రాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యామరియు స్కిల్ సెంటర్ శిక్షకులు మోహన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు కంప్యూటర్‌పై అవగాహన - కోటిరెడ్డి

విశాలాంధ్ర-రామాపురం : కుమ్మరపల్లి పాఠశాలలకు ఐదు కంప్యూటర్లను సాఫ్ట్వేర్ ఇంజ నీరు నందలూరు కోటిరెడ్డి ఐదు కంప్యూటర్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా .మండలం లోని కుమ్మర పల్లె పంచాయతీ సురక వాండ్లపల్లికు చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కోటిరెడ్డి గ్రామంలోని పాఠశాలలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని సంకల్పంతో ప్రాథ మిక పాఠశాలకు రెండు కంప్యూటర్లు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకుమూడు కంప్యూటర్లను చిల్డ్రన్స్ డే సందర్భంగా ఆయన ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేము చదువుకుండే సమయంలో ఎలాంటి సదుపాయాలు ఉండేవి కాదని నేను కూడా పేద కుటుంబంలోనే జన్మించానని ప్రతి విద్యార్థి విద్యార్థినీలు కంప్యూటర్ పై అవగాహన కలిగి ఉండాలనిఆయన విద్యార్థులకు తెలిపారు. తమ గ్రామంలోని జడ్పీ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు. మండల స్థాయిలో ప్రథమ. ద్వితీయ స్థాయిలలో ఉత్తీర్ణత సాధించిన వారికి 30 వేలు ప్రథమ స్థాయికి. 20 వేలు ద్వితీయ స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన వారికి నగదు ప్రోత్సాహం అందజేస్తామని ఆయన ప్రకటించారు .జిల్లా స్థా యిలో రాణిస్తే వారికి 50 వేల రూపాయలు ఇస్తానని టిడిపి మండల యువ నాయకుడు ప్రదీప్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

పుస్తక పఠనంతో మానసిక వికాసం

విశాలాంధ్ర- మైలవరం : పుస్తక పఠనంతో మానసిక వికాసాన్ని పెంపొందించు కోవచ్చు నని జమ్మలమడుగు మండల విద్యాశాఖ అధి కారి చంద్రశేఖర్ రావు తెలిపారు. శనివారం ఉదయం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా లైబ్రేరియన్ నాదెండ్ల బాబ్జీ ఆధ్వర్యంలో పట్టణంలోనిలైబ్రరీలో పుస్తకాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా మండల విద్యా శాఖా అధికారి చంద్రశేఖర్ రావు పాల్గొని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల మానసిక వత్తిడిని తగ్గిచడంతో పాటు మానసిక వికాసం పెరుగుతుందని విద్యార్థి దశ నుండే పుస్తక పఠనం అలవార్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యకమంలో లైబ్రరీ అభివృద్ధి కమిటీ కోశాధికారి అమీర్ బాషా, కుండా భాస్కర్, డాక్టర్. నరసింహులు, వనం గురు కుమార్, మధు శర్మ, బండి ఆత్మకూరు మనోహర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు, పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం పట్ల హర్షం : దుగ్గనపల్లి సురేంద్రారెడ్డి

విశాలాంధ్ర - వీరబల్లి : తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పట్ల ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దుగ్గనపల్లి సురేంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను దాదాపుగా 25 వేల మెజారిటీతో గెలిపించడం చూస్తే తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని ఏ మేర అభివృద్ధి చేశారో అర్థమవుతోందని తెలిపారు. అన్నమయ్య జిల్లాలో వచ్చే ఎన్నికల్లో గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు.

బద్వేల్ మార్కెట్ యార్డ్ మందుబాబుల అడ్డా

విశాలాంధ్ర - బద్వేలు : మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ యార్డ్ ఇప్పుడు వ్యాపా రానికి కాకుండా మందుబాబుల అడ్డాగా మారిపోయింది. ప్రతిరోజూ పట్టపగలు గుంపులుగా చేరి అక్కడే మద్యం సేవి స్తున్నారు. ఖాళీ బ్రాందీ బాటిల్స్, వాటర్ ప్యాకెట్లు, నీళ్ల బాటిళ్లు మార్కెట్ యార్డ్‌లో ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి. ఈ దృశ్యాలు చూసినా ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వ్యాపార కార్యకలాపాలు నడవాల్సిన ప్రదేశం చెత్త, మద్యం సీసాలతో ఉండడంతో మార్కెట్ యార్డ్ వ్యాపారానికి కట్టిందా, లేక మందుబాబులకు అడ్డా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ పరిస్థితిని గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఇప్పటికైనా, సంబంధిత పోలీసులు, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మందుబాబులను మార్కెట్ యార్డ్ లో తాగకుండా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

స్వచ్ఛ ఆంధ్ర సామాజిక పరిశుభ్రత

విశాలాంధ్ర-బద్వేలు : పెద్ద గోపవరం అంగ న్వాడీ కేంద్రం యూపీ స్కూల్‌లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర వ్యక్తిగత సామాజిక పరిశుభ్రత థీమ్స్ కార్యక్రమమును మండల అభివృద్ధి అధికారి రామ్నాథ్ రెడ్డి అధ్యక్షతన పంచాయతీ సెక్రెటరీ విజయ్ కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామస్తులు హాజరై పిల్లలకి ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత కార్యక్రమం పై అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో శివలింగం, నందీశ్వరుడు, నాగపడగ ప్రతిష్ట

విశాలాంధ్ర-రైల్వేకోడూరు : మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త కోడూరులో శనివారం కార్తీక పుణ్య మాసం పురస్కరించుకుని కొత్త రామాలయం సమీపంలో నూత నంగా నిర్మించిన పీఠంపై స్థానికులు ఉపవాసాలతో భక్తిశ్రద్ధలతో శివలిం గం, నందీశ్వరుడు,నాగ పడగను ప్రతిష్టించారు. తిరుపతి తిరుమల దేవస్థానం పురోహితుల మంత్రోచ్చా రణల మధ్య శివలింగం, నందీశ్వ రుడు, నాగ పడగను తీసుకొచ్చి కలశ స్థాపన హెూమం, అభిషేకం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించి ప్రతిష్ఠించారు. కొత్త కోడూరు వాసులు భక్తిశ్రద్ధలతో శివనామస్మరణతో కార్తీక మాసంలో విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాన్ని నిర్వ హించారు. భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేసి భక్తిని చాటుకున్నారు. అత్యద్భుతమైనటువంటి భక్తి ప్రప త్తులతో నిర్వహిం చారు. ఈ కార్య క్రమంలో కొత్తకోడూరు యువకులు సుబ్రమణ్యం ఆచారి,సాయి, సుద ర్శన్ రెడ్డి,రామకృష్ణ, లక్ష్మినారాయణ, శివరాజు, శివరాం, కార్తీక్,రమణ, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

కేబుల్ దొంగలపై ఎస్ఐ అనిల్‌కుమార్ దూకుడు

విశాలాంధ్ర - లింగాల : మండలంలో నెలల తరబడి రైతులను ఊహించనంత ఇబ్బందులకు గురిచేసిన చేస్తున్న మోటార్ కేబుల్ దొంగల ముఠాలకు పులివెందుల రూరల్ సీఐ ఎన్. వెంకట రమణ సారథ్యంలోని కొత్త ఎస్ఐ అనిల్‌కుమార్ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన తొలి రోజు నుంచే చురుగ్గా పనిచేస్తూ, దొంగలపై దాడి చర్యలను ప్రారంభించిన ఎస్ఐ, "నాలుగవ సింహం పంజా పవర్" ఏంటో దొంగలకి రుచి చూపిస్తున్నారు. మొన్న కొమన్నూతల క్రాస్ వద్ద ఇద్దరు కేబుల్ దొంగలను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ, శుక్రవారం అర్ధరాత్రి మరోసారి దూకుడు ప్రదర్శించారు. కోమన్నూతల పరిసర ప్రాంతాల్లో పొలాల్లోని కేబుల్‌ను దొంగిలించి తీసుకెళ్తున్న ఇద్దరు వ్యక్తులను మాటువేసి పార్ణపల్లి లో పట్టుకున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. పట్టుబడిన వారిలో ఒకరు కర్ణాటక ప్రాంతానికి చెందిన వ్యక్తి అని సమాచారం. అయితే ఈ వివరాలను పోలీసులు అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. రాత్రింబవళ్ళు మండలమంతా గస్తీ తిరుగుతూ, దొంగల ముఠాలను ఒక్కొక్కటిగా బయటకు లాగి చర్యలు తీసుకుంటున్న ఎస్ఐ అనిల్‌కుమార్ దూకుడు రైతుల్లో కొత్త ఆశను నింపుతోంది. "ఎన్నో రోజులు రైతులను నిద్రపోనీయకుండా చేసిన కేబుల్ దొంగల ఆటలు ఎస్ఐ చర్యలతో ఇకనైనా పూర్తిగా ఆగిపోతాయని ఆశిద్దాం. దొంగల ముఠాలు మొత్తం ఎన్ని? ఇంకా ఎవరెవరు ఈ దొంగతనాల్లో భాగమై ఉన్నారు? పట్టుబడిన వారివెనుక మరెంత నెట్‌వర్క్ ఉన్నదా అన్న అంశాలపై ఎస్ఐ అనిల్‌కుమార్ తనదైన శైలిలో లోతైన విచారణ కొనసాగిస్తున్నారని సమాచారం. మిగతా వివరాలు పోలీస్ అధికారులు వెల్లడించాల్సి ఉంది.

కుష్టి వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టి వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ శేఖర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాలలో కుష్టి వ్యాధి పై సర్వే చేపట్టాలని రేపటినుండి ఈనెల 31 వరకు సర్వే చేయాలని సిబ్బందికి సూచించారు.గ్రామాలలో సర్వేలో ఎవరైనా స్పర్శ జ్ఞానం లేని, ఎర్రని రాగి రంగు మచ్చలు, ఉన్నవారిని గుర్తించాలని అలాంటివారికి మందులు వాడితే 6, లేదా 9నెలలో నయం అవుతుందని. లేకుంటే అంగవ్యకల్యం వచ్చే అవకాశం ఉందని గ్రామాలలో తెలియచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వీరనారాయణ ఏఎన్ఎంలు ఆశలు తదితరులు పాల్గొన్నారు.

అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు

విశాలాంధ్ర-సుండుపల్లె: రాయచోటి ఆర్టీసీ డిపోకు చెందిన ఏపీఎస్ఆర్టీసీ బస్సు రోడ్డు అదుపుతప్పి పక్కకు ఒరిగింది.రాయచోటి నుంచి సుండుపల్లెకు వస్తున్న బస్సు ఆనపల్లి సమీపంలో ఒక కారును తప్పించడానికి ప్రయత్నించగా ఈ సంఘటన జరిగింది.బస్సులో ఉన్న 38 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటకు వచ్చినట్లు తెలిపారు. ఎవరికి ఎలాంటి గాయాలు తగలకుండా ప్రమాదం తప్పినందున, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

చంద్రబాబు ప్రభుత్వ తీరుపై జనాగ్రహం

విశాలాంధ్ర-నందలూరు: ప్రభుత్వం నిర్వహించాల్సిన మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తున్న చంద్రబాబు ప్రభుత్వం తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, స్వచ్ఛందంగా సంతకాలను చేస్తున్న తీరు ఇందుకు నిదర్శనమని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, నందలూరు మండలం ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి లు పేర్కొన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీక రణకు వ్యతిరేకంగా పాటూరు, నాగిరెడ్డిపల్లి, నందలూరు, ఆడపూరు పంచాయతీలకు సంబంధించి విష్ణు ప్యారడైజ్‌లో అలాగే నల్ల తిమ్మాయిపల్లి, లేబాక, చెన్నయ్య గారి పల్లి, పొత్తపి, కుంపిణీపురం, టీవీ పురం, మదన మోహనపురం, టంగుటూరు పంచాయతీల సంబంధించి కుంద నెల్లూరు యల్లమ్మ గుడి దగ్గర రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అగ్రవర్ణాల్లోని పేదవిద్యార్థు లకు వైద్యవిద్య, రోగులకు మెరుగైన వైద్యం అం దించేందుకు నాడు వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి కేంద్రం నుంచి 17 మెడికల్ కాలేజీలకు అనుమతులు తీసుకొచ్చినట్టు చెప్పారు. వాటిలో ఏడు కాలేజీల నిర్మాణం పూర్తికాగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని గుర్తుచేశారు. చంద్రబాబు ప్రభుత్వం వాటిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అందుకు నిరసనగా ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ, ఒక ఉద్యమంలా సాగుతోందని చెప్పారు. ప్రజాగ్రహాన్ని పరిగణనలోకి తీసుకుని చంద్రబాబు ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి, మండల మహిళా నాయకురాలు పల్లె మాధవి, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ త్రినాథ్, అరిగెల సౌమిత్రి, నడివీధి సుధాకర్, సోమిశెట్టి ప్రభాకర్, ఆకేపాటి జగదీశ్వర్ రెడ్డి, అజీజ్, షేక్ సుభాన్, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, చొప్ప నరసింహారెడ్డి, విజయుడు, బ్యాంకు నారాయణ, గుండు గోపాల్ రెడ్డి, అరిగె నాని, మోదపోతుల సుధాకర్, కాకి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- సాగునీరు, తాగు నీరు పై ప్రత్యేక చొరవ
- బ్రహ్మ సాగర్‌లో 17.2 టీఎంసీ నీటి నిల్వ
- ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జల హారతి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల కేంద్రం పరిధిలోని బ్రహ్మ సాగర్ రిజర్వాయర్‌లో 17, 2 టీఎంసీ నీరును నిల్వఉంచడం జరిగిందని అందులో భాగంగానే బ్రహ్మ సాగర్‌లో జల హారతి కార్యక్ర మాన్ని చేపట్టడం జరిగిందని మైదుకూరు శాసనస భ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. 2014 తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఇరిగేషన్ మంత్రితో కలిసి బ్రహ్మ సాగర్ ను పరిశీలన చేసి 0.8 కిలోమీటర్లు లైనింగ్ పనులను 300 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని 2019 వరకు వైసిపి అధికారంలోకి రావడంతో 3000 క్యూసెక్కుల నీరుతో బ్రహ్మ సాగర్ కు వచ్చేటివి అని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి ఈ ప్రాంత ప్రజల కోసం సాగునీరు తాగునీరు సమస్యలు లేకుండా బ్రహ్మ సాగర్ లో 17.2 టీఎంసీ నీటిని నిలువ ఉంచడం జరిగిందని ప్రజల దృష్టిలో ఉంచుకొని బ్రహ్మ సాగరకు పుష్కలంగా నీరు ఉంచడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాబోయే మూడు సంవత్సరాల వరకు నీటి కొరత ఉండదని రైతులు పుష్కలంగా పంట సాగుకు చేసుకోవచ్చన్నారు ఈ కార్యక్రమం ఉద్దేశించి బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు సాగునీరు తాగునీరు కొరత లేకుండా మైదుకూరు శాసనసభ్యులు కృషితో పుష్కలంగా నీటిని నిలువ ఉంచడం జరిగిందని ప్రస్తుతం బ్రహ్మ సాగర్ లో 17. 2 టీఎంసీ నీటి నిల్వ ఉంచడం జరిగిందని బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ పరిధిలో ఉన్న రైతులకు ప్రజలకుఎలాంటి ఇబ్బంది లు అన్నారు. విలేకరులు అడిగిన సమాచారం గతంలో వైసిపి ప్రభుత్వంలో 17 టీఎంసీలు నీళ్లు ఉంచడంతో సాగర్ లో లీకేజీ అయ్యాయని మళ్లీ అదే పరిస్థితి వస్తుందని మీడియా అడగడంతో ఎలాంటి ఇబ్బందులు ఉండవని బ్రహ్మ సాగర్ లీకేజీ వల్ల ఇబ్బందులు ఉండవని వారన్నారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దార్, కార్తీక్, ఎంపీడీవో, రామచంద్ర రెడ్డి, ఇరిగేషన్ డి ఈ మురళీకృష్ణ, ఏ ఈ నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం సీనియర్ నాయకులు యపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, సోమిరెడ్డి పల్లె సహకార పరపతి సంఘం చైర్మన్ యల్లటూరి సాంబశివరెడ్డి కానాల మల్లికార్జునరెడ్డి పూజ శివ యాదవ్, భీమ నాయుడు, సోమశేఖర్ నాయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాగిపోగు మధు, ఎర్రంపల్లి చిన్న, సన్నిపూరి శీను తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-రాజంపేట: రాజంపేట పెన్షనర్ల సంఘం ఎన్నిక శనివారం ఎన్జీవో కార్యాలయం నందు ఏకగ్రీవంగా జరిగింది. జిల్లా అధ్యక్షులు బి.వెంకటరమణ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా పిచ్చయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా జీ.వి నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.వెంకటేశ్వర్లు, ఎస్.రామాంజనేయులు, వసంతరాయుడు, భాస్కర్ పంతులు, గౌరవాధ్యక్షులుగా కే.డి వరప్రసాద్, కే.కృష్ణయ్య, కార్యదర్శి పి.ఎల్లయ్య, కోశాధికారి జీ.వి చలపతి, కార్యనిర్వాహక కార్యదర్శిగా పి.సుబ్బరామయ్య, కె.నరసింహులు, సుశీలమ్మ, కార్యదర్శులుగా రమణ నాయుడు, జి.యానాదయ్య, వసంతకుమారి, ఎం.నారాయణ, జయ చంద్ర రెడ్డి, ఆర్థిక కమిటీ సభ్యులుగా ఏసన్న, బాబు, కమిటీ సభ్యులుగా చౌడమ్మ, లక్ష్మీనరసయ్య, సుబ్రహ్మణ్యం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి పి.చిన్న రెడ్డన్న, జిల్లా అధ్యక్షులు బి.వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి వి.రెడ్డి కుమార్, ఆర్థిక కార్యదర్శి జయ చంద్రారెడ్డి., తాలూకా అధ్యక్షులు చెంగల్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ డి.ఎ మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్రాంత ఉద్యోగులకు రావలసిన పి.ఎఫ్, కమ్యూటేషన్, గ్రాటివిటీ, ఎంకాష్మెంట్ ఆఫ్ అర్నెల్ లీవ్ సకాలంలో మంజూరు చేయాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

శివపార్వతుల కల్యాణం

విశాలాంధ్ర-లింగాల: మండల కేంద్రంలోని దిగువ లింగాల శ్రీ కోదండరామాలయంలో కార్తీక మాసం ప్రత్యేక పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులు విశేషంగా హాజరై శ్రీ శివపార్వ తుల దివ్య కళ్యాణాన్ని దర్శించి ధన్యులయ్యారు. కళ్యాణోత్సవం అనంతరం స్వామి వారి ఉత్సవ మూర్తులను ఊరేగించారు. అనంతరం గ్రామస్తుల సౌజన్యంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్దలు, చిన్నలు అందరూ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను అందించారు. గ్రామస్తులు ప్రతి సంవత్సరం కార్తీక మాసం సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని సంకల్పించారు.

కోడూరు సబ్ డివిజన్ ఎడిఇ గా ప్రియదర్శన్ రెడ్డి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ట్రాన్స్ కో సబ్ డివిజన్ ఎడిఇఇగా యు ప్రియదర్శన్ రెడ్డి శనివారం పూర్తి బాధ్య తలు చేపట్టారు. ప్రొద్దుటూ రు టౌన్‌లో ట్రాన్స్ కో ఏఇగా పని చేస్తూ పదోన్నతిపై వచ్చి కోడూరు ఎడిఇఇ గా బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యుత్ వినియోగ దారులు అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. వినియోగదారులు కూడ విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు. విద్యుత్ శాఖ ఏఇలు సుబ్రమణ్యం, అకేపాటి కిరణ్ కుమార్, యోగనంద్ తదితరులు అభినందనలు తెలిపారు.

ఆరోగ్యాంగా ఉండాలంటే శుభ్రత అవసరం

కమిషనర్ మనోజ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: విద్యార్థి దశనుండే పరిసరాల పరిశు భ్రతపై ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి అన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రారంభించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ ఆంధ్ర ప్రోగ్రాం ప్రతీ నెల మూడవ శనివారం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం నగరంలోని. మునిసిపల్ ఉర్దూ హై స్కూల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజు మనం ఆరోగ్యాంగా ఉండాలంటే శుభ్రత ఎంతో ముఖ్యమని, మనం మన ఇంటిని మరియు మన పరిసరాలని పరి శుభ్రంగా ఉంచుకోవాలిఅన్నారు. స్కూల్ లో చెత్తని మరియు తిన్న తరువాత మిగిన భోజనాన్ని డస్ట్ బిన్స్ లో మాత్రమే వేయాలని.. అలాగే పర్సనల్ గా కూడా ఎప్పుడు శుభ్రంగా ఉండేలాగా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్రం, ప్రజా వైద్యాధికారి సోధా గిరి రమేష్, ఎంఈఓ రఫిక్ అహ్మద్, హెడ్ మిసెస్ అజిరాబి, స్కూల్ సూపర్వైజర్ ఫరూక్ అహ్మద్, అధ్యాపకులు విద్యార్థినీలు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జనకు నిలయాలు

ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లె: గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జనకు నిలయాలని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. మదనపల్లి శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంతకుమారి ఆధ్వర్యంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలోని పుస్తకాలు చదువుకొని సమాజంలో గొప్పగా ఎదగాలని సూచించారు. అదేవిధంగా నిరుద్యోగులకు పోటీ పరీక్షలు ఉపయోగపడే అనేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని సూచించారు. గ్రంథాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధి ప్రాధాన్యత నిస్తోందన్నారు. అదేవిధంగా విద్యార్థులతో ఎమ్మెల్యే సరదాగా ముచ్చటించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే జహాని గ్రంథాలయ అధికారిణి వసంత కుమారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.మునిగోపాల కృష్ణ, శ్రీవిద్యా వికాస్ జూనియర్ కళాశాల కరెస్పాండెన్, ప్రిన్సిపాల్ శివశంకర్ నాయుడు, సిబ్బంది మరియు కళాశాల విద్యార్థులు, విశ్రాంత ఉపాధ్యాయుడు రెడ్డెప్ప, టిడిపి నాయకులు శ్రీరామ సహదేవ నాయుడు, బీదం గురునాథ్ యాదవ్, బెల్లె రెడ్డి ప్రసాద్, మంచూరు గురు, గ్రంథాలయ సిబ్బంది జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె అభివృద్ధికి ఇచ్చిన హామిలు సున్నా



విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె మెడికల్ కాలేజ్, అభివృద్ధి, చిప్పిలి, బండకాడపల్లి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్, రోడ్ల విస్తరణ, కొత్తగా రోడ్ల ఏర్పాటుపై స్పష్టమైన హామీ ఇవ్వని మంత్రుల పర్యటన హార్సిలీహిల్స్ చూడడానికి, జనంలేని మీ నాయకుడి ప్రమాణ స్వీకారం చూడడానికి వచ్చారా... అంటూ మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ అహమ్మద్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. శనివారం మదనపల్లె రూరల్ కురవంక పంచాయతీ భువనేశ్వరి ఆలయం సమీపంలో కోటి సంతకాల రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా నిసార్ అహమ్మద్ మదనపల్లెలో మంత్రుల పర్యటనపై విమర్శలు గుప్పించారు. కూటమి మంత్రుల మదనపల్లె పర్యటనలో మదనపల్లె అభివృద్ధి విస్మరించారని, స్పష్టమైన హామిలు ఇవ్వని మంత్రులను ప్రశ్నించలేని కూటమి నాయకులు సిగ్గుపడాలని ఎద్దేవా చేశారు. మెడికల్ కాలేజ్ పైన వైద్య ఆరోగ్య శాఖమంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రకటన చేస్తారని ఆశిస్తే ఆయన మాత్రం జగన్మోహన్ రెడ్డి, వైసిపి ప్రభుత్వ ముక్కు నేలకు రాయాలని చెప్పడం విడ్డురంగా వుందని, మెడికల్ కాలేజ్ పిపిపి విధానాన్ని రద్దు చేస్తామని చెప్పని నువ్వు ఏమీ రాస్తావు అని ప్రశ్నించారు. మదనపల్లె కేంద్రంగా జరిగిన కిడ్నీ రాకెట్ పై ఏమి చర్యలు, హాస్పిటల్ సీజ్ చేస్తారా, సిట్, సిఐడి, సిబిఐ విచారణ చేస్తామని ప్రకటించకుండా జారుకోవడం నీకే చెల్లింది. కిడ్నీ రాకెట్ సంబంధాలు ఇంక ఎవరికి వున్నాయి, గుట్ట ఎమీ అనే విషయాలు చెప్పారా అని ప్రశ్నించారు. పౌర సరఫరాల శాఖ మంత్రి పార్టీకి చెందిన వ్యక్తి ప్రమాణ స్వీకారం చేస్తే వచ్చారు తప్ప ఆయన సివిల్ సప్లై పైన మాట మాత్రం మాట్లాడక పోవడం దురదృష్టకరం అన్నారు. వైసిపి పాలనలో రేషన్ బియ్యం ఇంటివద్దనే ఇచ్చేవారని, ఎంతో బాగుండేదని అన్నారు. మదనపల్లె పట్టణం అభివృద్ధి, రోడ్ల దుస్థితిపై ఎలాంటి ప్రకటనలు చేయకపోవడం వారు కేవలం టూర్ పైన వచ్చారా, మార్కెట్ కమిటీ చైర్మన్, పాలకమండలి ప్రమాణ స్వీకారం తప్ప ప్రజలకు ఉపయోగపడింది శూన్యం, ప్రజాధనం వృధా పర్యటనగా అభివర్ణించారు. మరోవైపు మెడికల్ కాలేజ్ మదనపల్లెకు వైసిపి ప్రభుత్వం తెచ్చి నిర్మాణం చేపడితే, కూటమి ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయడానికి ప్రయత్నం చేస్తోందని, ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యశాల అందించాలి..

ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన చమర్తి

విశాలాంధ్ర-రాజంపేట: గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుండి వివిధ రకాల వ్యాధులపై ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందితో కలిసి అన్ని వార్డుల్లో పర్యవేక్షిస్తూ.. రోగులను పరమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వైద్యులకు చమర్తి సూచించారు. సిబ్బంది వివరాలు, వైద్యుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఓపికి ఎంతమంది వస్తున్నారని ఆరా తీశారు. అదేవిధంగా వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని, డయాలసిస్ కేంద్రం, ఆసుపత్రిలో వసతులు బాగా ఉండాలని పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో రోగులను పరామర్శించి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వర్ణాంధ్ర - స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణంలోనే డాక్టర్లు మరియు పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ నాగేశ్వర్ రాజు, డాక్టర్ అనిల్ కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ప్రజల ఆరోగ్యం పదిలం

విశాలాంధ్ర-నిమ్మనపల్లె: పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకో వడం ద్వారా ప్రజల ఆరోగ్యం పదిలం గా ఉంటుందని డి ఎల్ పి ఓ నాగరాజా అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నిమ్మనపల్లె ఎంపీడీవో కార్యాలయం నుంచి స్థానిక బస్టాండ్ కూడలి వరకు ఏఓ రమేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీఓ బాలరాజు, ఎంఈఓ పద్మావతి, టిడిపి నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. నిమ్మనపల్లిలో సచివాలయ ఉద్యోగులతో, జడ్పీ హైస్కూల్ (తెలుగు) విద్యార్థులతో ర్యాలీ చేపట్టి అధికారుల చేత పరిసరాల పరిశుభ్రత నిర్వహణపై ప్రతిజ్ఞ చేయించారు. పంచాయతీ అధికారులు ప్రతి గ్రామంలోనూ ఇంటింటా చెత్త సేకరణను సేకరిస్తున్నారని, మురుగునీటి కాలువలను పారిశుధ్య కార్మికుల తరచూ శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్య కార్మికులు ప్రతిరోజు వారి పరిధిలోని ఓ పల్లెకు వెళ్లి ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు. ఈ ప్రక్రియను ఫోటో తీసి ఆన్ లైన్‌లో పొందుపరచాలన్నారు. చెత్త నుంచి సంపదను సృష్టించాలని తెలిపారు. ప్రతిరోజు శుద్ధమైన త్రాగునీరును ప్రజలకు అందించాలని పేర్కొన్నారు. మురుగునీటి కాలువలను శుభ్రపరచి, కాలువ గట్టుపై ఉన్న గడ్డిని తొలగించాలని ఆదేశించారు. తద్వారా దోమల ప్రబలకుండా ఉంటాయన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పంచాయతీ కార్యదర్శులు పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిశుభ్రతపై తమకు ఫిర్యాదులు అందితే సంబంధించిన అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయవద్దని సూచించారు. నీటిని ఒకే చోట ఎక్కువ కాలం నిలువ ఉంచడం వలన దోమల ప్రబలతాయన్నారు. దోమలతో మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ పద్మావతి, ఏపీఎం మురళి, హౌసింగ్ ఏఈ అమర్నాథ్, ఉపాధ్యాయుల గోపాల్, పంచాయతీ కార్యదర్శి నాగరాజా, టిడిపి నాయకులు రాజన్న, శ్రీపతి, నవీన్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

బద్వేల్‌లో ప్రజా దర్బార్

విశాలాంధ్ర-బద్వేలు: ప్రజా సమస్యల పరిష్కార వేదికగా కూటమి నాయకులు ప్రజా దర్బారు నిర్వహిస్తున్నారు. బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం టీడీపీ ఇన్ చార్జ్ రితేష్ రెడ్డి, ప్రజా దర్బారు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తమ సమస్యలను తెలిపేందుకు బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయనికి తరలివచ్చారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో రాసిఇచ్చి ఇంచార్జ్ రితేష్ రెడ్డికి వివరించారు. అర్జీలను స్వీకరించిన రితిష్ రెడ్డి కొన్ని సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. మరి కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బారు కార్యక్రమాలు నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షల నెరవేరుతున్నాయన్నారు.

నిమ్మనపల్లి ఎంపీడీఓగా ఫక్రుద్దీన్ సాహెబ్

విశాలాంధ్ర-నిమ్మనపల్లి: నిమ్మనపల్లి నూతన ఎంపీడీఓగా డి.ఫక్రుద్దీన్ సాహెబ్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఏఓ గా పని చేస్తున్న రమేష్ బాబుకు ఉన్నతాధికారులు ఎంపీడీఓగా బాధ్యతలు అప్పగించగా ఆయన ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్నారు. వీరి స్థానంలో నంద్యాల జిల్లా డోన్ మండలంలో డిప్యూటీ ఎంపీడీఓగా పని చేస్తున్న డీ.ఫక్రుద్దీన్ సాహెబ్ పదోన్నతి పొంది నిమ్మనపల్లి మండలం నూతన ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించారు. ఏఓ రమేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీఓ బాలరాజు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, టిడిపి నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా పారదర్శకంగా చర్యలు చేపడతామని తెలిపారు. మండలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా, క్రమం తప్పకుండా పారిశుధ్య నిర్వహణ చేపట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. మండల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి, చేపట్టడానికి అధికారుల, ప్రజాప్రతినిధుల సమన్వయంతో, సహకారంతో కృషి చేస్తానన్నారు.

భావి భారత దేశం మీదే.. ఉజ్వల భవిష్యత్తు మీదే...

విశాలాంధ్ర-మదనపల్లె: భావి భారత దేశం మీదేనని మదనపల్లి శాసనసభ సభ్యులు షాజహాద్ భాష సతీమణి గుల్నార్ అన్నారు. శనివారం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలు సందర్శించి బాలల దినోత్సవ సందర్భంగా పిల్లలకు కేక్ కట్ చేసి స్నాక్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి భారతీయ రేపటి పౌరులు మీరందరూ బాగా చదువుకోవాలని భారతదేశానికి ఉజ్వల భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని అన్నారు. వేంపల్లి పంచాయతీ వైస్ సర్పంచ్ బైరాగి భారతి నాయుడు మరియు టిడిపి క్యాడర్లో ఉన్న వాళ్ళందరూ విచ్చేసి చైతన్య అనాథ సినిమాలో ఉన్న పిల్లలతో మమేకమై బాగా చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మదనపల్లి శాసనసభ సభ్యులుకి గుల్నర్ మాట్లాడుతూ మీకు కావాల్సిన ఆట వస్తువుల తీసిస్తానని ప్రతి ఒక్కరికి జీవితంలో ఆటలు ముఖ్యమని ఒక్కొక్కరికి ఒక్కొక్క రకమైన ప్రతిభ ఉంటుందని మీ ప్రతిభను బయట తీసినప్పుడే మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జివి ఎస్ బాబు, జనరల్ సెక్రెటరీ కవిత రాణి మాట్లాడుతూ మాకు 2013లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మా అనాథాశ్రమం కొరకు జాగా ఇచ్చిందని కానీ ఇంతవరకు మాకు ఎంజాయ్ మెంట్ సర్టిఫికెట్ కూడా రాలేదని దానికి రకరకాల కారణాలు ఉన్నాయని అన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ మా సంస్థను సందర్శించి బికేపల్లి హాలో అనాథాశ్రమం స్థాపించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈసారి మీ సంస్థను సందర్శించినప్పుడు మీ పిల్లలు కావలసినటువంటి ఆట వస్తువుల సామాగ్రి మొత్తం తెచ్చిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్యాడర్ బైరాగి భారతి నాయుడు, శ్యామలమ్మ రజిని, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు : గ్రాండ్ మాస్టర్ సునీల్

విశాలాంధ్ర -రాజంపేట : క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ బి.సునీల్ పేర్కొన్నారు. ద్రోణాచార్య మార్చల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం జిఎంసి ప్రాంగణంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ సునీల్ మాట్లాడుతూ బెల్ట్ గ్రేడింగ్‌లో 19 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, వారిలో కూరాకు వెంకట్ వినయ్ కుమార్ రెడ్ బెల్ట్ సాధించగా మిగిలిన 18 మంది వివిధ గ్రేడుల్లో అర్హత సాధించారని తెలిపారు. టైక్వాండో ఒలంపిక్ క్రీడ కావడం చేత విద్యార్థులకు ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, ఉద్యోగాలలో క్రీడా కోటా కింద మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లల్ని ప్రోత్సహించి క్రీడల్లో రాణించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ, సంయుక్త కార్యదర్శి మందాశివయ్య,క్రీడాకారులు పాల్గొన్నారు.

ఖాతాలో రూ.2లక్షలు నగదు మాయం

విశాలాంధ్ర-వాల్మీకిపురం : మండలంలోని చింతపర్తికి చెందిన తెదేపా ఉమ్మడి చిత్తూరు జిల్లా మాజీ తెలుగు రైతు కార్యదర్శి కలికిరి సుధాకర్ రెడ్డి ఇదే ప్రాంతంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంకులో ఖాతాదారుడిగా ఉన్నాడు. శుక్ర, శనివారాల్లో తన ఖాతా నుంచి దాదాపు రెండు లక్షలు నగదు మాయమైనట్లు శనివారం గుర్తించారు. శుక్రవారం ఐదుసార్లు, శనివారం ఆరుసార్లు తన ఖాతా నుంచి నగదు ఆన్లైన ద్వారా డ్రా చేసినట్లు బాధితుడు శనివారం గుర్తించి బ్యాంకు మేనేజర్తో పాటు స్థానిక ఎస్సై చంద్రశేఖర్కు శనివారం ఫిర్యాదు చేశారు.

గ్రంథాలయంలో పుస్తకం ప్రదర్శన

విశాలాంధ్ర- రామాపురం: మండల కేంద్రమైన రామాపురంలో శాఖ గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు గ్రంథాలయ ఉద్యోగి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖ గ్రంథాలయంలో ఉన్నటువంటి అరుదైన పుస్తకాలను విద్యార్థులు ఎంతో ఆసక్తిగా చదువుతున్నారన్నారు. పుస్తక పఠనం అనేది విద్యార్థులకు ఉండవలసిన ప్రధాన లక్షణ మని నేటి సమాజంలో పిల్లలు సోషల్ వెబ్సైటు మీద ఎక్కువ ఆసక్తి చూపుతున్నారన్నారు. దీనివలన లాభం కన్నా నష్టం ఎక్కువ పుస్తక పఠనం ఒక అలవాటుగా అలవర్చు కుంటే దాని వలన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని అన్నారు. విద్యార్థులు టాటుకులు గ్రంథాలయం కొచ్చి పుస్తకాలను చదువుతున్నారని ఆయన తెలిపారు.

జిల్లా పరిషత్తు స్థలాల పరిరక్షణకై పోరాటం : సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడపరూరల్ : విలువైన జిల్లా పరిషత్తు స్థలాల్లో వాణిజ్య సముదా యాల పేరుతో కబ్జా చేసేందుకు అధికారులు అధికార పార్టీ నేతల రత్నాలను సాగనివ్వబోమని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 16న జిల్లా పరిషత్ సీఈఓ పేరుతో నాగరాజుపేట వద్ద, ఆహార భవన్ పక్కన రెండు ఎకరాల జిల్లా పరిషత్తు స్థలంలో, కళాక్షేత్రం పక్కన ఏడు సెంట్ల స్థలం లో ఎవరైనా వాణిజ్య అవసరాల కోసం, కార్పొరేట్ విద్యాసంస్థల ఏర్పాటు కోసం వారు కోరిన విధంగా నిర్మించి కట్టబెట్టేందుకు పేపర్ ప్రకటన విడుదల చేసిందన్నారు. విడుదల చేసిన రెండు రోజులకే నాగరాజుపేట వద్ద ఉన్న రెండు ఎకరాలలో 1,24,47,587 రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణాలు, కళాక్షేత్రం వద్ద ఏడు సెంట్లలో ఒక కోటి 50 లక్షల అంచనా వ్యయంతో వాణిజ్య సముదాయం నిర్మాణానికి టెండర్లు పిలవడం ఈ టెండర్లలో అధికార పార్టీకి చెందిన ఒక వ్యక్తికి కట్టబెట్టడం ఈ

మొత్తం ప్రక్రియ జిల్లా పరిషత్తు నియమ నిబంధనలకు విరుద్ధంగా చేపట్టారన్న ఆరోపణలతో రద్దు చేసినట్లు సమాచారమన్నారు. ఏది ఏమైనా గత ప్రభుత్వంలో ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఒక ప్రైవేటు కాలేజీ యాజమాన్యంతో రూపాయి కారు ఒప్పందం చేసుకున్న అప్పటి సీఈవో సుధాకర్ రెడ్డి ఎలాంటి వేలం ప్రకటన లేకుండానే ఏకపక్షంగా కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ ఆందోళన చేపట్టిందన్నారు. అదే జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఉన్న అన్నా క్యాంటీన్‌ను కూడా ఒక ప్రైవేటు వ్యక్తికి కట్టబెట్టి, ప్రారంభానికి సిద్ధం చేసుకున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు ద్వారా రద్దు చేయించిన ఘటనను గుర్తు చేశారు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకున్న చందాన ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆ పార్టీ అండదండలతో అధికారులను ప్రలోభ పెట్టి విలువైన ప్రభుత్వ స్థలాలు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. 2004 నుండి 2009 వరకు వైయస్సార్ హయాంలో కడప నగరంలో విలువైన ప్రభుత్వ స్థలాలు పాత రిమ్స్, పాత మున్సిపల్ కార్యాలయం, గాంధీ పార్కు ఆక్రమించుకోవాలని ఎత్తించడానికి వ్యతిరేకిస్తూ ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ వేదిక పేరుతో పెద్ద ఎత్తున పోరాటం చేసి కాపాడాల్సి వచ్చింది అన్నారు. విపక్షంలో ఉన్న టిడిపి గట్టిగా మాట్లాడిందని కానీ నేడు అధికారంలోకి వచ్చిన టిడిపి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో కూడా ఆక్రమణంలో ఆగడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలు ఉండేది ప్రైవేటు వ్యక్తుల వ్యాపార ప్రయోజనాల కోసం కాదన్నారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా స్థలాల కేటాయింపు కోసం ప్రకటనలు, టెండర్లు పిలిచిన జడ్పీ సీఈఓ ఓబులమ్మ పై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-గాలివీడు : అరవీడు గ్రామ పరిధిలోని జగనన్న కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం,వ్యవసాయ కార్మిక సంఘం నేతలు డిమాండ్ చేశారు.శుక్రవారం వారు కాలనీని సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి పోతగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం సుమారు 100 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించినప్పటికీ, అవసరమైన మౌలిక వసతులు అందించకపోవడంతో పేదలు ఇళ్ల నిర్మాణంలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రస్తుతం కాలనీలో రహదారి, వీధి దీపాలు, సిమెంటు రోడ్లు, మంచినీటి సదుపాయం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీ చుట్టూ పంట పొలాలు,చెట్ల వల్ల విషపురుగుల బెడద పెరిగిందని,తాగునీటి కోసం ట్యాంకర్ నీటికి రూ.1000 చెల్లించే దుస్థితి నెలకొన్నట్లు తెలిపారు. కనీసం బస్సు స్టేజ్ కూడా లేక ప్రయాణం కష్టసాధ్యమైందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి కాలనీలో మౌలిక వసతులు కల్పించి, ఉచితంగా తాగునీటిని సరఫరా చేసే చర్యలు తీసుకోవాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మండెం సుధీర్‌కుమార్, గాలివీడు మండల నేతలు సి.వీరభద్ర, పి.వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

తోట్లపల్లిలో వనభోజన మహోత్సవం

కార్యక్రమాల్లో విరజానంద స్వామి, ప్రజా ప్రతినిధులు, నేతలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని తోట్లపల్లి పరిధిలో శ్రీ అచలానంద ఆశ్రమం సమీపంలో వనభోజన మహోత్సవం కార్యక్రమాన్ని ఆశ్రమం మఠాధిపతులు శ్రీ శ్రీ విరజానంద స్వాముల వారి ఆధ్వర్యంలో చేపట్టారు. కులమతాలకు అతీతంగా భారీగా భక్తులు తరలివచ్చి వనభోజన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వీరనారాయణరెడ్డి మండలాభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి స్థానిక సర్పంచ్, రాయపురెడ్డి లక్ష్మీదేవి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు వనభోజన మహోత్సవంలో పాల్గొన్నారు అనంతరం స్వాములవారి ఉపన్యాసాలు పలు సాంస్కృత కార్యక్రమాలు చిన్నారితో కోలాటాలు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు గ్రామస్తులు ప్రాంతాలు వివిధ వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ కుమార్తె వేడుకల్లో డీసీసీబీ చైర్మన్ మంచూరు

విశాలాంధ్ర- అట్లూరు : ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ శ్రీనివాస రెడ్డి కుమార్తె వివాహ వేడుక గన్నవరం సాయి మిథాలీ కన్వెన్షన్ సెంటర్ హాల్లో వివాహ వేడుకలలో ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, ఆప్కాబ్ చైర్మన్ ఏలూరు డీసీసీబీ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున, గుంటూరు డీసీసీబీ చైర్మన్ మల్లికార్జునరావు, కృష్ణాజిల్లా డీసీసీబీ చైర్మన్ రఘురాంలతో పాల్గొన్నారు. వధూవరులైన ఉన్నతి, ప్రచేత్‌ల వివాహ వేడుకలలో కాబోవు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆశాజనకంగా కంది పంట

విశాలాంధ్ర-తొండూరు: ఈ ఏడాది కందిపంట ఆశాజనంగా ఉంది. కంది పంట ఈ ఏడాది రైతులకు కొత్త ఆశలు నింపుతోంది. పప్పుధాన్యాలలో ముఖ్యమైన ఈ పంటను దీర్ఘకాలికంగా సాగు చేసే ప్రక్రియలో, వర్షపాతం అనుకూలంగా ఉండటంతో పంట స్థలాల్లో పచ్చదనం విరాజిల్లుతోంది. ఈ సీజన్‌లో వర్షాలు సమృద్ధిగా రావడంతో మొలకెత్తిన కంది మొక్కలు సమానంగా పెరిగి, పంట ఏపుగా నిలిచింది. ఇప్పటికే పంటకు సగం కాలం పూర్తవగా, మిగిలిన వ్యవధిలో ప్రధానంగా కార్తీక మబ్బులు తప్పితే పెద్దగా చీడపీడల బెడద ఉండబోదని రైతులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో కంది దిగుబడి ఆశించిన స్థాయిలో రావచ్చని వ్యవసాయ నిపుణులు అంచనా వేస్తున్నారు. పంటపై సహజ సంబంధ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో ఈ సీజన్ రైతులు లాభాల పట్ల ఆశాజనకంగా ఉన్నారు. రైతుల ఆశలు ఫలించాలని ఆశిద్దాం.

జాతీయ స్థాయి క్రీడలకు రైల్వేకోడూరు వేదిక కావాలి :స్టేట్ సెక్రటరీ భానుమూర్తిరాజు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జాతీయస్థాయి క్రీడా పోటీలకు రైల్వేకోడూరు వేదిక కావాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కూల్ ఫెడరేషన్ సెక్రటరీ జి భానుమూర్తిరాజు పిలుపునిచ్చారు. కె బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గవర్నమెంట్ హైస్కూల్ క్రీడా మైదానంలో శనివారం ఎస్ జిఎఫ్ అండర్ 19 బేస్ బాల్ బాల బాలికల రాష్ట్ర స్థాయి పోటీలను ప్రారంభించారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడాకారులు మంచి నైపుణ్యం ప్రదర్శిస్తే ఒలింపిక్ స్థాయిలో కూడా మెడల్స్ సాదించవచ్చన్నారు. పరస్పర సంస్కృతి అలవాట్లు తెలుసుకోవడానికి క్రీడలు ఉపయోగపడతాయన్నారు.రైల్వేకోడూరులో రాష్ట్ర స్థాయి క్రీడలు జరగడం గర్వకారణమన్నారు. అండర్ 19 స్కూల్ గేమ్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ చంద్రమోహన్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలు 15,16,17 తారీఖులలో మూడు రోజుల పాటు జరుగుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 450 మంది బేస్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారన్నారు.విద్యతో పాటు క్రీడారంగంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.బేస్ బాల్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తహశీల్దార్ కోనేటి అమర్ నాథ్, ఎంపిడిఓ ఆర్ నాగిరెడ్డి, సర్పంచ్ దార్ల చంద్రశేఖర్,సిఐ కె హెమసుందర్ రావు,

ప్రిన్సిపాల్ యశోధర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ,రిటైర్డ్ పిడి సుబ్బరాజు,వ్యాయామ ఉపాధ్యాయులు,బేస్ బాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.